
క్లుప్తంగా

విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..


గార్ల: 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికలో రెండు రోజుల క్రితం ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు బుధవారం స్పందించారు. గార్లలోని నిర్మలా హైస్కూల్ సమీపంలో వంగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంను విద్యుత్ ఏఈ మహేంద్రబాబు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు.

కట్టకు మరమ్మతు చేయాలని వినతి



చిన్నగూడూరు: మండలంలోని గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామంలోని పెద్ద చెరువు కట్టకు శాశ్వత మరమ్మతులు చేయాలని చిన్నగూడూరు ఇరిగేషన్ డీఈఈ పొట్టయ్య, గ్రామ కార్యదర్శికి బుధవారం వినతిపత్రం అందజేశారు. డీఈని కలిసిన వారిలో రైతులు చెక్కల శ్రీను, మూల శ్రీనివాస్ రెడ్డి, పొన్నం వెంకటేష్, కారుపోతుల శంకర్, తదితరులు ఉన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు కోరారు. పాఠశాలలో బుధవారం రెండో రోజు సమ్మర్ క్యాంపు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్‌బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ పుష్పలీల, ఉపాధ్యాయలు సైదులు రెడ్డి, వెంకటేశ్వర్లు, దాసరి రిషీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోచింగ్ ప్రారంభం

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కిడ్స్ వరల్డ్ అథ్లెటిక్స్ డే పురస్కరించుకొని బుధవారం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాస నాగమణి అధ్యక్షతన జిల్లా అథ్లెటిక్ ఉపాధ్యక్షుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు సమ్మర్ క్యాంపులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ పద్మావతి, అసోసియేషన్ కార్యదర్శులు దాక్షినాయక్, గాంధీ వీరన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.


చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: విద్యార్థులు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం ఉషశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండోరోజు వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మెడిటేషన్, యోగా, స్పోకెన్ ఇంగ్లిష్ ఫౌండేషన్ ఇన్ మ్యాథమేటిక్స్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, డ్రాయింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపేందర్, సునీత, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

తరగతులకు హాజరుకావాలి

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రత్యేక్ష తరగతులు ఈనెల 10, 11, 18, 25, జూన్ 1న తేదీల వారీగా జరగనున్న తరగతులకు విద్యార్థులు హాజరుకావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.లక్ష్మణ్‌నాయక్, అంబేడ్కర్ కోఆర్డినేటర్ బి.హత్తిరాం కోరారు. బీఏ, బీకాం, బీఎస్సీల రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ విద్యార్థులకు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ అధ్యాయ కేంద్రంలో క్లాస్‌లను నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 73829 29705 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.


వక్ఫ్ చట్టంతో న్యాయం



నెల్లికుదురు: కేంద్రం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టంతో పేద ముస్లింలకు న్యాయం జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వక్ఫ్ చట్ట సవరణ అభియాన్ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజు, మైనార్టీ కోకన్వీనర్ ఎండీ.ముస్తఫా, రాధపటేల్, నల్లాని పాపారావు, కర్నె ప్రభాకర్ రెడ్డి, సురేష్, సంతోష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయె

- నేటినుంచి ప్రారంభం
- ముస్తాబైన లక్ష్మీనారాయణస్వామి ఆలయం



ముస్తాబైన ఆలయం

గూడూరు: మండల కేంద్రంలో భక్తుల కోర్కెలు తీరుస్తూ, ప్రజలకు సుఖశాంతులను కలుగజేస్తూ ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. కాకతీయుల కాలానికి పూర్వం ఎక్కువగా వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో దేవాలయాలు ప్రతిష్ఠించారు. నాడు దక్షిణ భారత దేశంలోనే లక్ష్మీనారాయణస్వామి ఆలయాలు అరుదుగా ఉంటాయి. అందులో తెలంగాణ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రతిష్ఠించబడిన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం రెండోదిగా పేరుగాంచింది. ఎంతో కాలంగా ఈ ఆలయ స్థానాచార్యులుగా వేదాంతం వారి కుటుంబం నిర్వహిస్తుంది. రెండు వందల సంవత్సరాలుగా గ్రామానికి చెందిన వేదాంతం శ్రీనివాసాచార్యులు ఆయన తరువాత వేదాంతం వరదరాజాచార్యులు, తదుపరి వేదాంతం నర్సింహాచార్యులు, తరువాత వేదాంతం లక్ష్మీనర్సింహాచార్యులు, నేడు వేదాంత వరదరాజాచార్యులు స్థానాచార్యులుగా కొనసాగుతున్నారు. నాటి నుంచి ఈ ఆలయంలో ప్రతీ ఏట వైశాఖ శుద్ధ ఏకాదశి మొదలుకొని బహుళ విధియ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయానికి చైర్మన్‌గా గ్రామానికి చెందిన ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి కొనసాగుతున్నారు.

పూజా కార్యక్రమాలు..

ఈసంవత్సరం జరుగబోయో వార్షిక బ్రహ్మోత్సవాల వివరాలను చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ వెల్లడించారు. మే 8వ తేదీ గురువారం (నేడు) సాయంత్రం 6 గంటలకు తొల్లక్కం కార్యక్రమంతో అధ్యయనోత్సవాలకు శ్రీకారం చుడతారు. 9వ తేదీ శుక్రవారం రాత్రి సామూహిక లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, 10వ తేదీ శనివారం గరుడ వాహన సేవ, 11వ తేదీ ఆదివారం ఉదయం హనుమాన్ శోభాయాత్ర, సాయంత్రం బ్రహ్మోత్సవ ఆరంభం, ధ్వజారోహణము, రాత్రి పల్లకీసేవ, 12వ తేదీ సోమవారం సాయంత్రం అశ్వవాహనంపై అమ్మవారి పల్లకీసేవ, రాత్రి 7గంటలకు ఎదుర్కోళ్లు, 8గంటలకు శ్రీలక్ష్మీ నారాయణస్వామి తిరుకల్యోణోత్సవం వైభవంగా జరిపిస్తారు. 13వ తేదీ మంగళవారం సాయంత్రం బండ్లు తిరుగుట, రాత్రి అశ్వవాహనంపై స్వామి వారి ఊరేగింపు, 14వ తేదీ ఉదయం దోపు సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం తదుపరి చక్రతీర్థం నిర్వహిస్తారు. సాయంత్రం పన్నెండు శావలతో బ్రహ్మోత్సవాలకు ముగింపుపలుకుతారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం


- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్ రావు

పెద్దవంగర/తొర్రూరు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, యూత్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పెద్దవంగరలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థలపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో కొనడం లేదని, కొనుగోలు సక్రమంగా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టేసి హామీలను విస్మరించడంతో ప్రకృతి పగబట్టిందని గుర్తు చేశారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లో చెల్లించాలని వ్యవసాయశాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్తమాటలే అన్నారు. 25శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసి పూర్తి రుణం మాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని హేళన చేశారు. తడిసిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదరు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరిరావు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా నివసిస్తున్న పౌరులను పంపించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల పౌరులను జిల్లాలో గుర్తించి వెంటనే వారి దేశాలకు తిరిగి పంపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహచారికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు జిల్లాలో ఎవరైన అక్రమ పౌరులు ఉంటే గుర్తించాలని, జిల్లాలోని మదర్సాలపై నిఘా ఉంచి చట్ట ప్రకారం వాటిని తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం అశోక్, పాదిళ్ల నర్సింహరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దార ఇందుభారతి, ఓర్సు పద్మావతి, సరోజ, సందీప్, రిషి, సందీప్, శ్యాంప్రసాద్, శ్యాంసుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా సూత్రాలు పాటించాలి

పెద్దవంగర: రైతులు విద్యుత్ భద్రతా సూత్రాలు పాటించాలని విద్యుత్ ఏడీఈ చలపతిరావు అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఏఈ రమేశ్‌బాబుతో కలసి వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు నిహాల్, మనోహర్, రవి కుమార్, పవన్ కళ్యాణ్, సిబ్బంది పుల్లయ్య పాల్గొన్నారు.

కురవి: విద్యుత్ ప్రమాదాల నుంచి కాపాడుకుందామని డీఈ టెక్నికల్ పెద్దిరాజం, డీఈ విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఈ రమేశ్, ఏఈలు సునిల్, శారద, సుమన్, మహేందర్ బాబు, కిరణ్ పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

నెల్లికుదురు: ప్రమాదవశాత్తు గడ్డి మోపులు దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. బాధితుడు ఎడ్ల ఆగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తన వ్యవసాయ పంట చేతికి వచ్చిన అనంతరం గడ్డిని మోపులుగా కట్టించి, 350 మోపులను రెండు వాములుగా పేర్చానని తెలిపాడు. సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశాడు.

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి



గార్ల: కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



మహబూబాబాద్ రూరల్: పూజల్లో పాల్గొన్న భక్తులు



కేసముద్రంలో..

గార్ల: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం స్థానిక వర్తకసంఘం భవనంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, అత్తులూరి సత్యం, వేణుగోపాల్, కనకశేఖరం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వోలం సత్యనారాయణ, బిజ్జాల ప్రభాకర్, వోలం గోవర్ధనగిరి, సమ్మయ్య, చంద్రశేఖర్, శంకర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సందర్భంగా స్థానిక శ్రీవాసవిమాత దేవాలయంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చొడవరపు మంజువాణి, ఇమ్మడి రవికుమార్ గీతారాణి, చొడవరపు సుజాత, శ్రీరంగం కిషోర్, సుభాషిణి పాల్గొన్నారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలి

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



గార్ల: మాట్లాడుతున్న గౌని ఐలయ్య

గార్ల: ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరిపి దేశంలో శాంతిని నెలకొల్పాలని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. బుధవారం సీపీఎం కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు, ఆదివాసీలపై విచక్షణా రహితంగా హత్యాకాండను కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఈనెల 9న మహబూబాబాద్‌లో నిర్వహించే ర్యాలీకి జిల్లా నలుమూలల మండలాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు కందునూరి శ్రీనివాస్, జంపాల విశ్వ, అలువాల సత్యవతి, జంపాల వెంకన్న, రాధాకృష్ణ, మాన్యా, గౌని భద్రయ్య, ఇర్రి రవి, పెద్దవెంకటేశ్వర్లు, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు మండల కేంద్రంలో బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, బుచ్చిరాములు, యుగేందర్, రాజమల్లు, కొమ్మనబోయిన వేణు, తిరుపతి, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న సంఘం నాయకులు

నెహ్రూసెంటర్: భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా సైనికులారా మీ వెంటే ఉంటామంటూ జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ బుధవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో శంతన్ రామరాజు, వీరన్న, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు సంఘీభావం

భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను సీపీఐ స్వాగతిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు జాతీయ పతాకంతో సీపీఐ బుధవారం సంఘీభావం తెలిపింది. అనంతరం పహల్గాం మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన కట్లోజు పాండురంగాచారి, వరిపెల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్, బానోత్ లింగ్యానాయక్, అబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి పాల్గొనారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



మహబూబాబాద్ రూరల్: ఆరాధన పూజల్లో పాల్గొన్న భక్తులు



చిన్నగూడూరు: పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు



పెద్దవంగర: వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



కేసముద్రం: వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మహబూబాబాద రూరల్/చిన్నగూడూరు/పెద్దవంగర/కేసముద్రం: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వీరబ్రహ్మేంద్ర స్వామి కుల, మత, లింగ, ప్రాంత భేదం లేకుండా అందరిని సమానంగా చూసేవారని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందరికీ పంచారని తెలిపారు. భవిష్యత్‌ను ముందుగానే చెప్పిన కాలజ్ఞానిగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రసిద్ధి చెందాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

లబ్ధిదారుల ఆందోళన

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8, 13వ నంబర్ రేషన్ దుకాణాల ఎదుట బుధవారం బియ్యం కోసం లబ్ధిదారులు ఆందోళన నిర్వహించారు. 7వ తేదీ దాటినా బియ్యం పంపిణీ చేయకపోవడంపై 13వ వార్డు డీలర్ మల్లం అనిల్‌ను లబ్ధిదారులు నిలదీశారు. అధికారులు స్పందించి తమకు సకాలంలో బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ప్రారంభం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వరంగల్ ఆధ్వర్యంలో ఫైనలియర్ విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంను ఏడీఆర్ ఉమారెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, గోపిక పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గూడూరు: మండల కేంద్రంలో తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే మురళీనాయక్ మంజూరు చేసిన రూ.14లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ వీరస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొమ్మాలు, శ్రీపాల్‌రెడ్డి, ఎడ్ల నరేష్‌రెడ్డి, మధుగౌడ్, చంటి స్వామి పాల్గొన్నారు.

బడిబాట

కేసముద్రం: మండలంలోని బేరువాడ గ్రామంలో యూపీఎస్‌కి చెందిన ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం భీరం జనార్దన్‌రెడ్డి, బానోతు భాగ్య, కోడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

కురవి: ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాలకు, గాలిదుమారానికి కూలిపోయిన ఇళ్ల బాధితులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బలపాల తదితర గ్రామాల్లో కూలిన ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో బానోత్ దేవానాయక్, రాజునాయక్, వెంకన్ననాయక్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

రూ.50వేల విరాళం



నెల్లికుదురు: మండల కేంద్రంలోని శ్రీ గోదాదేవి సహిత శ్రీ రంగనాయకస్వామి ఆలయ పునర్నిర్మాణానికి అయ్యప్ప సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రత్నపురపు యాకేష్, గౌరవ అధ్యక్షుడు కావటి కొమురయ్య, కావటి పిచ్చయ్య, మూల పుల్లారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

డోర్నకల్: గొల్లచర్ల, చిలుకోడు మార్గంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఫకీరాతండాకు చెందిన గుగులోత్ సోమ్లా గొల్లచర్ల నుంచి ద్విచక్రవాహనంపై ఫకీరాతండాకు వెళ్తుండగా మోడల్ స్కూల్ సమీపంలో వాహనం అదుపు తప్పి కింద పడటంతో సోమ్లాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మంకు తరలించారు.

ఆర్‌ఓబీపై నిలిచిన లారీ



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్‌ఓబీపై ఓ లారీ నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం తలెత్తిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వరంగల్ రూరల్ జిల్లా నుంచి భద్రాచలం పేపర్ మిల్లుకు కర్రలోడుతో లారీ జిల్లా కేంద్రం మీదుగా వెళ్తుంది. ఈ క్రమంలో లారీ జిల్లా కేంద్రంలోని ఆర్‌ఓబీ మీదుగా వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా లారీ వెనుక భాగంలో గల కట్టలు విరిగిపోయి ఆ వాహనం అక్కడిక్కడే నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.


ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నాగరాజు

నెహ్రూసెంటర్: తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా నిమ్మల నాగరాజు ఎన్నికయ్యాడు. ముదిరాజ్ సంఘంలో క్రియాశీలకంగా పని చేస్తూ, బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని చేపడుతున్న కార్యక్రమంలో చురుకుగా పని చేస్తున్న తనను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. సంఘ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని నాగరాజు తెలిపారు.

త్వరలో విగ్రహ ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జూన్ నెలలో ఆవిష్కరిస్తామని విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్న తెలిపారు. జిల్లా కేంద్రంలో విగ్రహ ఏర్పాటు ప్రాంతంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజేందర్, బిక్కి వెంకటేశ్వర్లు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా రవాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల, వాహన డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలంగాణ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం నాగరాజు డిమాండ్ చేశాడు. మే 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మెకు మద్దతుగా జిల్లా క్యాబ్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రవాణ శాఖ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్‌కు సమ్మెనోటీస్ అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమేష్, షాజహన్, శ్రీను, రాంమూర్తి, నవీన్, సతీష్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించి, ప్రచారం నిర్వహించారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు



నెహ్రూసెంటర్/గార్ల/కురవి: గెరిల్లా పోరాట యుద్ధ పద్ధతులను ఉపయోగించి బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొని గిరిజన హక్కులకు కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాశెట్టి లక్ష్మణ్, కుదురుపాక వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, సంతోష్, సత్యనారాయణ పాల్గొన్నారు.